విశాలాంధ్ర

దళిత, మైనార్టీ నాయకుల అరెస్ట్

విశాలాంధ్ర-కనిగిరి : వైసీపీ ప్రభుత్వంలో దళిత, మైనార్టీలపై జరుగుతున్న దాడులకు నిరసనగా విజయవాడలో మంగళవారం దళిత హక్కుల పోరాట సమితి, సిపిఐ ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో నిరసన కార్య క్రమం జరిగింది. సిపిఐ దళిత నాయకులు వైసిపి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ క్రమంలో నిరసన అనంతరం నాయకులను అరెస్ట్ చేసి విజయవాడలోని గవర్నర్ పేట పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కరవాది సుబ్బారావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

బడుగు బలహీన వర్గాల కోసం జ్యోతిరావు పూలే కృషి

విశాలాంధ్ర-దర్శి : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రసన్న అధ్యక్షతన సభా కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య వక్తలు సంఘ సేవకులు జీవి రత్నం, పీడీసీఎస్ డైరెక్టర్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరం వెంకటేశ్వరావు మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి చదువులను ప్రోత్సహించి బడుగు బలహీన వర్గాలకోసం అహర్నిశల కృషి చేసిన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని వారు కొనియాడారు. రాష్ట్ర దళితసేన దర్శి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జి.ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల ఐదవ తేదీ నుండి 14 తారీకు వరకు దేశంలో బడుగు బలహీన వర్గాల కోసం అనేక సేవలందించి దేశ స్థాయిలో చిరస్మరణగా నిలిచిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగజ్జీవన్‌రావు వారి ఆశయాల కోసం నిరంతరం నేటి తరం కొనసాగించవలసిందిగా వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ నరసింహారావు,రామారావు, వీఆర్వో, వీఆర్ఏ, తదితరులు పాల్గొన్నారు.

చెన్నయ్య మేస్త్రికి భవన నిర్మాణ కార్మికుల ఆర్థికసాయం

విశాలాంధ్ర-కంభం : కంభం పట్టణానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడికి మంగళవారం భవన నిర్మాణ కార్మిక సంఘం తరుపున భవన నిర్మాణ కార్మికులు ఆర్థిక సహాయం అందించారు. ఈ నెల 2వ తేదీన చెన్నయ్య ఓ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులు చెన్నయ్యను కలిసి పరామర్శించి, ఆయనకు ధైర్యం చెప్పారు. అనంతరం 67 వేల రూపాయల ఆర్థిక సహాయంను ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కంభం మండల భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

సీఆర్పీలతో సమీక్షా సమావేశం

విశాలాంధ్ర-కంభం : స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ. బి.మాల్యాద్రి అధ్యక్షతన మంగళవారం సిఆర్పీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంఈఓ మాల్యాద్రి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలు, నిర్వహణ పట్ల విద్యాశాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. 2023-24 నూతన విద్యా సంవత్సరానికి సంబంధించి జగనన్న విద్యా కానుకలు మండల కేంద్రానికి రానున్న నేపథ్యంలో పంపిణీ కార్య క్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలనీ, పాఠశాల స్థాయిలో విద్యా సంబంధిత అంశాలలో ఎటువంటి పెండింగ్స్ లేకుండా చూడాలని అన్నారు. పాఠశాలలో మరియు కళాశాలల్లో యూ డైస్ రిమార్కులను సరి చేయాలన్నారు. స్టూడెంట్ అటెండెన్స్, జగనన్న గోరుముద్ద అంశాలలో నిరంతర పర్యవేక్షణ ఉండా లన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో సెన్సెస్ రికార్డులను తప్పనిసరిగా అప్డేట్ చేయించాలనీ, మండలంలోని బడి బయటి పిల్లల వివరాలు సేకరించి బడిలో నమోదు చేయించాలని అన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్ల కేటాయింపు, టీచ్ టూల్ పరిశీలన, ఎండ్ లైన్ పరీక్షల మార్కుల అప్లోడ్ ప్రక్రియలను పూర్తి చేయాలని తెలిపారు. పాఠశాల స్థాయిలో మిషన్ వాత్సల్య పథకం కింద అర్హులైన వారికి అవగాహన కలిగించాలని అన్నారు. మండల సమన్వయ కర్త చిన్ని.పద్మావతి, సిఆర్పీలు, ఎంఈఓ.మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం పర్యటనను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : వెంకటగిరి నియోజకవర్గ పరిశీలకులు ఈ నెల 12వ తేదీన మార్కాపురం పట్టణంనకు విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని కనిగిరి నియోజకవర్గం ప్రజలకు మరియు హనుమంతునిపాడు మండల ప్రజలకు హెచ్‌ఎం పాడు జడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి బటన్ నొక్కి ఈ బీసీ నేస్తం రెండవ పర్యాయం నిధులు విడుదల కార్యక్రమం జరుగుతుందని జడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణ ఒక ప్రకటనలో తెలియజేశారు.

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : వెంకటగిరి నియోజకవర్గ పరిశీలకులు ఈ నెల 12వ తేదీన మార్కాపురం పట్టణం నకు విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని కనిగిరి నియోజకవర్గం ప్రజలకు, హనుమంతునిపాడు మండల ప్రజలకు హెచ్‌ఎం పాడు మండల ఎంపీపీ గాయం సావిత్రి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి బటన్ నొక్కి ఈ బీసీ నేస్తం రెండవ పర్యాయం నిధులు విడుదల కార్యక్రమం జరుగుతుందని ఎంపీపీ గాయం సావిత్రి ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఏ పరిస్థితుల్లోనైనా మెరుగైన వైద్యం అందిస్తాం

ఒంగోలు జీజీహెచ్ సూపరింటిండెంట్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : వ్యాధి వ్యాప్తి చెందితే ఎటువంటి పరిస్థితి తలెత్తినా అన్ని వేళలా వైద్యం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, అంకితభావం కలిగిన వైద్య బృందం సేవలు అందించేందుకు సిద్ధంగా ఉందని ఒంగోలు జీజీహెచ్ సూపరింటిండెంట్ డాక్టర్ భగవాన్ నాయక్ తెలిపారు. కోవిడ్ సన్నద్ధతలో మాక్ డ్రిల్ నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మరియు జిజిహెచ్ సిబ్బంది ఈ డ్రిల్‌లో పాల్గొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో ఈ డ్రిల్ నిర్వహించారు. కోవిడ్ కేసులు అధికంగా నమోదు అయితే ఏ స్థాయిలో సన్నద్ధంగా ఉన్నామనే దానిపై డ్రిల్ నిర్వహిస్తారు. వివిధ విభాగాల పని తీరును పరిశీలించి తమ సన్నద్ధత ను నివేదిక అందచేస్తారు. ఇందులో భాగంగా జిజిహెచ్‌లో ఉన్న మూడు ఆక్సిజన్ ప్లాంట్స్, బెడ్స్ లభ్యత, ఆక్సిజన్ కన్సన్‌ట్రేట్స్, వాటి పని తీరును పరిశీలించారు. జిజిహెచ్‌లో 240 వెంటిలేటర్స్, 100 టెంపరరీ బెడ్స్, 3 ఐసియూ వార్డ్స్, 3 ఆక్సిజన్ ప్లాంట్స్, పాటు జిజిహెచ్‌లో 700 పడకలు సిద్ధంగా ఉన్నట్లు అంచనా వేశారు.

ఆశలన్నీ 'వెలిగొండ'పైనే..

నేడు పశ్చిమ ప్రాంతానికి రానున్న ముఖ్యమంత్రి జగన్

- ఈబీసీ నేస్తం నిధులు విడుదల చేయనున్న సీఎం
- సభా ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి, కలెక్టర్
- సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి నేడు పశ్చిమ ప్రాంతమైన మార్కాపురం రానున్నారు. ఈబీసీ నేస్తం రెండవ విడత నిధులను బటన్ నొక్కి విడుదల చేయనున్నారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు స్థానిక పార్టీ నేతలతో పాటు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి హోదాలో పశ్చిమ ప్రాంతమైన మార్కాపురం వస్తున్న సందర్భంగా వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి శుభవార్త వింటామన్న ఆశతో ఆ ప్రాంత ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి గత పర్యటనలో వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసిన తరువాతే సార్వత్రిక ఎన్నికలకు వెళ్తామని హామీ ఇచ్చారు. అందుకనుగుణంగా ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయింపు జరగలేదు. గత నెలలో అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2023-24 బడ్జెట్‌లో కూడా వెలుగొండ ప్రాజెక్టుకు అవసరమైన నిధులు కేటాయింపు జరగలేదు. పనులు కూడా నత్తనడకన నడుస్తున్నాయి. పునరావాస సమస్య పట్టి పీడిస్తుంది. ఆర్ఆర్ ప్యాకేజీ పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదు. ప్రాజెక్టు టన్నెల్ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉన్నాయి. మరో ఏడాది లోపు సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మరోసారి ముఖ్యమంత్రి పశ్చిమ ప్రాంతానికి వస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుకు పూర్తయ్యేందుకు సరిపడ నిధులు విడుదల చేస్తారన్న ఆశతో జనం ఎదురు చూస్తున్నారు. మరోపక్క పశ్చిమ ప్రాంతంలో విద్య, వైద్య, మౌలిక సదుపాయాల సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. మార్కాపురం కేంద్రంగా దర్శి, యర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి నియోజకవర్గాలను కలిపి జిల్లాను ప్రకటించాలని పెద్ద ఎత్తున ఉద్యమం జరిగింది. అయినా ముఖ్యమంత్రి పట్టించుకోలేదు. మార్కాపురం కేంద్రంగా జిల్లా చేయాలని ఆ ప్రాంత ప్రజల్లో బలంగా ఉంది. మరోపక్క వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అయిన పశ్చిమ ప్రాంతంలో ఆ ప్రాంత ప్రజల మనోభావాలకు అనుగుణంగా ప్రభుత్వ నిర్ణయాలు లేకపోవడంతో ప్రభుత్వ తీరుపై ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతుంది. దీనికి తోడు వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులు కూడా నత్తనడకన నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటన కీలకంగా మారింది. ఈబీసీ నేస్తం పథకాన్ని ప్రారంభించడంతో పాటు పశ్చిమ ప్రాంతంలోని ప్రధాన సమస్యలు ఎంతవరకు ప్రస్తావిస్తారనేదానిపై కూడా అందరిలో ఆసక్తి నెలకొంది.



సభా ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి, కలెక్టర్

నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి మార్కాపురంలోని ఎస్వీకేపీ కళాశాల ప్రాంగణంలో ఈబీసీ నేస్తం పథకాన్ని ప్రారంభించేందుకు రానున్నారు. ఈ ఈ నేపథ్యంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, స్థానిక ఎమ్మెల్యే నాగార్జునరెడ్డితో పాటు ఆ పార్టీ నాయకులు సభా ప్రాంగణం మరియు గ్యాలరీని పరిశీలించారు. ఎండ తీవ్రతను తట్టుకునే విధంగా వేదికను సిద్ధం చేశారు. స్టాల్స్, ఫోటో ఎగ్జిబిషన్, వేదిక వీటిని పరిశీలించారు. ముఖ్యమంత్రి వచ్చిన దగ్గర నుంచి వెళ్లేంతవరకు ఎలాంటి అసౌకర్యాలు, ఆటంకాలు కలగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను, వేదికను సిద్ధం చేశారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని మంత్రి ఆదిమూలపు సురేష్ కోరారు. సభా ప్రాంగణంకు యర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం నియోజకవర్గాల్లోని పార్టీ శ్రేణులంతా పెద్ద ఎత్తున తరలిరావాలని, ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

కట్టుదిట్టమైన ఏర్పాట్లు

మరోపక్క ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకొని ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు కలగకుండా పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. బందోబస్తు ఏర్పాట్లపై జిల్లా ఎస్పి మలిక గర్గ్ స్థానిక పోలీసులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి వచ్చే దగ్గర నుంచి వెళ్లేంత వరక ఎక్కడెక్కడ ఎవరెవరు బందోబస్తులో ఉండాలి వారికి సంబంధించిన ఇన్‌ఛార్జిలను నియమించారు. అధికారులు, పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలంటూ ఆదేశాలు జారీ చేశారు. పోలీసు సిబ్బందికి కేటాయించిన స్థలానికి నిర్దేశించిన సమయానికి విధులకు హాజరు కావాలని ఆదేశించారు. హెలిప్యాడ్ వద్ద నుంచి సభా వేదిక ప్రాంతంలో ఉండే పాయింట్‌లలో ఉండే అధికారులు, పోలీసులు కాన్వాయ్ వచ్చి వెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. హెలిప్యాడ్, వీఐపి రూట్, పార్కింగ్ ప్రాంతాల్లో బందోబస్తును ఎస్పీ మలిక గర్గ్ పరిశీలించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. సీఎం కాన్వాయ్ మార్గంలో ట్రైల్‌రన్ నిర్వహించారు.

స్ఫూర్తి ప్రదాత మహాత్మ జ్యోతిరావు పూలే

- ఘనంగా 197వ జయంతి
- నివాళులర్పించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, కుల సంఘాల నాయకులు

విశాలాంధ్ర-ఒంగోలు : మహాత్మ జ్యోతిరావు పూలే నేటి ప్రజలకు స్ఫూర్తి ప్రదాత అని పలువురు అధికారులు, రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు కొనియాడారు. జిల్లాలో జ్యోతిరావు పూలే 197వ జయంతిని మంగ ళవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పూలే విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్, ఎమ్మెల్యే బాలినేని, జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో..

మహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతి సందర్భంగా కొత్త మార్కెట్ సెంటర్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించిన కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్, జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, స్థానిక శాసనసభ్యులు బాలినేని శ్రీనివాస్ రెడ్డి, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, ఇతర ప్రజా ప్రతినిధులు, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి అంజల, ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించారు.

పూలేకు నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో...

ఒంగోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నగర టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు నిడమానూరి రమేష్ ఆధ్వర్యంలో అణగారినవర్గాల ఆశాజ్యోతి, సామాజిక తత్వవేత్త, సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతిలో టిడిపి నాయకులు నివాళులు అర్పించడం జరిగినది . మహిళలు, అట్టడుగువర్గాల ఆత్మగౌరవ పోరాటానికి విద్యనే ఆయుధంగా అందించిన పూలే మహాశయుని ఆశయసాధనకి కృషి చేయడం మనందరి బాధ్యత అని ఈ సందర్భంగా టీడీపీ నాయకులు తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో కోటారి నాగేశ్వరరావు,ఎద్దు శశికాంత్ భూషణ్, చుండి శ్యామ్, అంబూరి శ్రీను, సంద్రపాటి వర్ష్ వర్, గోగినేని రామారావు, రావుల పద్మజ, పసుపులేటి సునీత, టి అనంతమ్మ, హగ్గయ్యరాజ్, గుర్రం శేఖర్, పెద్దిశెట్టి చంద్ర,వరలక్ష్మి, పెళ్లూరు చిన్న వెంకటేశ్వర్లు, మండల కళ్యాణి, ఉప్పలపాటి నాగేంద్రమ్మ, ఆవుల శ్రీను, దాయినేని ధర్మ, నాలం నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ ఆధ్వర్యంలో..

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా 38 వ డివిజన్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించటం జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నగర అధ్యక్షులు 38 వ డివిజన్ కార్పొరేటర్ మలగా రమేష్, జిల్లా కార్యదర్శి రాయని రమేష్, నగర ప్రధాన కార్యదర్శి పల్లా ప్రమీల, నగర సంయుక్త కార్యదర్శి ఇంకొల్లు శివన్నారాయణ,33వ డివిజన్ అధ్యక్షులు హరి రాయల్,25 వ డివిజన్ అధ్యక్షులు పోకల నరేంద్ర బాబు, 42 వ డివిజన్ అధ్యక్షులు చల్లా కృష్ణ, భూపతి రమేష్, మరియు 38వ డివిజన్ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పూలేకు నివాళులర్పిస్తున్న జనసేన పార్టీ నాయకులు

పూలేకు నివాళులు అర్పిస్తున్న జిల్లా ఎస్పీ మల్లికగర్గ్

జిల్లా ఎస్పీ కార్యాలయంలో..మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మరియు పోలీస్ అధికారులు ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మల్లికగర్గ్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త, ఉద్యమకారుడని, సతీసహగమనం, అంటరా నితనం వంటి అనేక సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాటం చేసారని, కుల వ్యవస్థ నిర్మూలనకు పాటు పడ్డారని, బాలికలు, బడుగు, బలహీన వర్గాల ఆర్థిక,సామాజిక, రాజకీయ అభివృద్ధి కోసం, మానవ హక్కుల కోసం పోరాడిన మహోన్నత ఉద్యమకారుడిని కొనియాడారు.

దళిత హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో...

బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించడమే పూలేకి నిజమైన నివాళి అని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు అన్నారు..పూలే 196 జయంతి వేడుకలు ఒంగోలు పట్టణంలోని కూరగాయల మార్కెట్ సెంటర్ ఎదురుగా ఉన్న పూలే విగ్రహం వద్ద జరిగాయి. పూలే విగ్రహానికి నీలం నాగేంద్రరావు పూలమాల వేసి, అర్పించారు. అనంతరం నాగేంద్ర మాట్లాడుతూ, బిజెపి ప్రభుత్వం బీసీల ప్రభుత్వం అని చెప్పుకుంటున్న హిందుత్వ శక్తులు బీసీ కుల గణన జరగకుండా అడ్డుపడడాన్ని నాగేంద్ర తప్పు పట్టారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బక్కమంతుల వినయ్, బీసీ సంక్షేమ సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షుడు బంక చిరంజీవి, మాల మహానాడు ప్రకాశం జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

పూలేకు నివాళులర్పిస్తున్న నీలం నాగేంద్రం తదితరులు

బహుజన విద్యుత్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో...

మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతి సందర్భంగా బహుజన విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఒంగోలు విద్యుత్ సౌదా వద్ద గల విద్యుత్ ఎస్సీఈ కార్యాలయం వద్ద జరిగిన జయంతి వేడుకల కార్యక్రమంలో ముందుగా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బహుజన విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేళ అంజయ్య, డి ఈ పి శ్రీనివాసులు, మూడు జిల్లాల కంపెనీ ప్రెసిడెంట్ పి చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షులు ఏడీఏ రాఘవేంద్రరావు, జిల్లా సెక్రెటరీ సంతోష్ అనపర్తి శివ నాగేశ్వరరావు ఒంగోలు డివిజన్ అధ్యక్షులు, ఎస్ ఏఓకే సుబ్బారావు, డివిజన్ సెక్రెటరీ జాన్ ఏవో ఏ ప్రవీణ్, ఏవో రెవెన్యూ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో...

ఆధునిక భారతదేశ చరిత్రలో అగ్రకుల అణిచివేతలకు ఆధిపత్యాలకు వ్యతిరేకంగా ఉద్యమించిన తొట్ట తొలి సాంఘిక విప్లవ సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిబాపూలే 196వ జయంతి కార్యక్రమం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం ఎదుట మంచి పుస్తకం షాపు దగ్గర ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వివిధ ప్రజాసంఘాల నాయకులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు మాట్లాడుతూ 1827లో మహారాష్ట్రలో మాలి కుటుంబంలో జన్మించిన పూలే చిన్నతనంలోనే అవమానాలు వివక్షతలను ఎదుర్కొన్నాడు. ఈ కార్యక్రమంలో విప్లవ యువజనసంఘం రాష్ట్ర కన్వీనర్ భీమవరపు సుబ్బారావు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కిరణ్ ఐఎల్ పి రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా నాయకులు ఎం.జార్జి నాయకులు వెంకటేశ్వర్లు నరసింహారావు బహుజన నాయకులు మిరియం అంజిబాబు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు తోరటి ఆనంద్ రెడ్ స్టార్ నాయకులు బహుజన రచయిత పిన్నిక శ్రీను ఓపిడిఆర్ జిల్లా కార్యదర్శి ఏఎల్ ప్రసాద్ ప్రజాస్వామిక వాదులు ఆవుల సుబ్రమణ్యం విశ్రాంతి ఉద్యోగ సంఘాల నాయకులు డి పి ఆర్ ప్రసాద్ బహుజన కెరటాల నాయకులు సప్పిడి కోటేశ్వరరావు జై భీమ్ ఫౌండర్స్ అధ్యక్షులు పాలడుగు రమేష్ సుబ్బారావు తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-చీమకుర్తి : మహాత్మారావు జ్యోతిరావు పూలే 196వ జయంతి వేడుకలను పట్టణంలోని బి.సి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్ దగ్గర ఉన్న జ్యోతి రావ్ పూలే విగ్రహానికి ప్రకాశం జిల్లా బీసీ సంఘం ఉపాధ్యక్షులు దోమల పుల్లయ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే అణగారిన వర్గాలకు సమాన హక్కుల కోసం పోరాడిన గొప్ప సంఘసంస్కర్తను యువత విద్యార్థి లోకం స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. రచయితల సంఘం అధ్యక్షులు పిన్నిక శ్రీనివాసరావు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే 1827వ సంవత్సరంలో జన్మించి అప్పట్లోనే మహిళలకు అడుగు బలహీన వర్గాల చెందిన కులాల ప్రజలకు విద్య అందించడంలోనూ వారికి సమాన హక్కుల కోసం పోరాడారని రచయితగా అంటరానితనం స్త్రీ విముక్తి పై చాలా పుస్తకాల రాసి ప్రపంచానికే జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శమని చెప్పవచ్చు పూలే వివక్ష, పేదరికం, ఆర్థిక అసమానత్వం నిర్మూలించడానికి ఎంతో కృషి చేశారన్నారు. సంత నూతలపాడు నియోజకవర్గం ఇంచార్జ్ పి వెంకట శివ నాగరాజు, ఇతర కుల ప్రజా సంఘాల నాయకులు షేక్ బాషా, మేకల ఎల్లయ్య, నలమోలు హరి ప్రసాద్,బత్తుల మల్లికార్జున, పరాల శ్రీను, యాదగిరి, ఆంజనేయులు, దోమల వెంకటేశ్వర్లు, దోమల రవి, రాంబాబు, ఇస్తర్ల శంకర్, మర్రి లక్ష్మీనారాయణ, ఏ శ్రీనివాసరావు పాల్గొని జయప్రదం చేశారు.

విశాలాంధ్ర-సింగరాయకొండ : మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు పూలే కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సింగరాయ కొండలో గ్రామ సర్పంచ్ వనజ ముఖ్యఅతిథిగా పాల్గొని మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సర్పంచ్ మాట్లాడుతూ ఈ దేశానికి మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలని స్త్రీలలో చైతన్యానికి పునాది వేశాడన్నారు.

దివ్యాంగ విద్యార్థులకు ఇంటి వద్దనే విద్య

విశాలాంధ్ర-ముండ్లమూరు : మానసిక వికలాంగ విద్యార్థిని విద్యార్థులకు వారి వారి ఇంటి వద్దనే విద్య నేర్పించాలని ఐఈఏ ఎంఈ ఎం రమేష్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన భవిత కేంద్రాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగ విద్యార్థులకు జగనన్న కిట్లు అందించడం జరిగిందన్నారు. స్ట్రాంగ్ రూములో ఉన్న జగనన్న విద్యాకిట్లు పాడవకుండా శుభ్రపరచాలన్నారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల సెంటర్లను ఆయన పరిశీలించారు. సెంటర్లో గల వసతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సిడబ్ల్యుఎస్ఎన్ విద్యార్థులకు 50 మందికి, రవాణా బత్యం, విద్యార్థుల సహాయకులకు అలవెన్స్, ఇంటి వద్ద నేర్చుకుంటున్న విద్యార్థులకు అలవెన్స్ కింద 1,67,000 రూపాయలను విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జి చంద్రమోహన్, ప్రధానోపాధ్యాయురాలు ఎల్ సుజాత, ఐఈఆర్టి జి పిలిపి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వేతో భూ సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూముల రి సర్వేతో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ టి రవికాంత్ అన్నారు. మండలంలోని జమ్మలమడక గ్రామంలో మంగళవారం రీ సర్వే పై గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రవికాంత్ మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పేరుకుపోయిన భూ సమస్యలను రీ సర్వే ద్వారా పరిష్కారం జరుగుతుందని అన్నారు. రైతులందరూ అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. మీ గ్రామాలలో డ్రోన్ కెమెరా ద్వారా సర్వే చేస్తున్న సమయంలో రైతులందరూ సకాలంలో అందుబాటులో ఉండాలన్నారు. మండలంలో మొట్టమొదటిగా శంకరాపురం గ్రామం రీ సర్వే పూర్తి చేశామన్నారు. ప్రస్తుతం చిన్న ఉల్లగల్లు, బసవాపురం, జమ్మలమడక గ్రామాలలో రీ సర్వే జరుగుతుందన్నారు. గ్రామాలలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఎన్ వెంకటేశ్వర్లు, వీఆర్వో పీ వేణుగోపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మొలకయ్య, సర్వేయర్ నాగరాజు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన అధికారులు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : కోవిడ్ కేసులకు సంబంధించి ముందు జాగ్రత్తలో భాగంగా పెద్ద దోర్నాల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మంగళవారం సందర్శించి, హాస్పటల్ పరిసర ప్రాంతాలను, కోవిడ్‌కి సంబంధించిన పరికరాలను పరిశీలించారు. కోవిడ్ సమయంలో తీసుకోవలసిన తగు జాగ్రత్తలు, సూచనలు, సలహాలను వైద్య సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా పెద్ద దోర్నాల హాస్పిటల్ వైద్యాధికారి డాక్టర్ రసూల్ మాట్లాడుతూ కోవిడ్ సమయంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, పరిశుభ్రతను పాటించాలని, జలుబు, జ్వరం, దగ్గు, ఆయాసం ఉన్నట్లయితే దగ్గరలోని ప్రభుత్వ వైద్యశాలలకు వెళ్లి చికిత్స చేయించుకోవాలని తెలిపారు. అలాగే ఆ సమయంలో ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించాలని, సామాజిక దూరం పాటించాలని తెలిపారు. జిల్లా వైద్యాధికారులు శ్రీనివాసులు, హాస్పటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : ఏప్రిల్ 14న గుడిపాటి పల్లిలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు వైసీపీ నాయకులు కటికల వెంకటరత్నం అన్నారు. మంగళవారం మండలంలోని గుడిపాటి పల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ప్రతిష్టించి పది సంవత్సరాలు పూర్తయినందున సాయంత్రం నాలుగు గంటలకు మోటార్ సైకిల్ తో బారి ర్యాలీ, అనంతరం గొప్ప బహిరంగ సభ ఉంటుందని ప్రతి ఒక్కరూ పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పాప బత్తిని నాగేశ్వరరావు అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

ప్రభుత్వభూమిని కాపాడేదెవరు?

- వరుసబెట్టి కబ్జాలకు పాల్పడుతున్నా పట్టించుకునే వారు కరవు
- తాజాగా వెలుగు చూసిన పాతశింగరాయకొండ 309 సర్వే నంబర్
- ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఫిర్యాదు చేసిన సర్పంచ్

విశాలాంధ్ర-శింగరాయకొండ : పాత శింగరాయకొండ పంచాయతీలోని 309 సర్వే నెంబర్ కబ్జాలు మరోసారి వెలుగు చూశాయి. మండల తహసీల్దార్, వారి సిబ్బంది అసమర్థత వలన కబ్జాకు గురవుతున్న భూముల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతూనే ఉంది. తాజాగా ఈసర్వేనెంబర్‌లో 80 సెంట్లలో ఫీల్డ్ అసిస్టెంట్ ఆక్రమించుకుని మామిడి తోట సాగు చేస్తు న్నారని ఈ భూమిని తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఆగ్రామ సర్పంచ్ రాజ్యలక్ష్మి తహసీల్దార్ ఉషకు ఫిర్యాదు చేశారు. అయితే ఈసర్వే నెంబర్ మొత్తం ఇప్పటికే కబ్జాకు గుర యింది. వాస్తవానికి పాతశింగరాయకొండ పంచా యతీలోని 309 సర్వేనెంబర్ విస్తీర్ణం 94 ఎకరాలు. గతంలో తహశిల్దార్‌లు ఈభూమిలో 24 మందికి పట్టాలు ఇచ్చి ఉన్నట్లు రెవెన్యూ రికార్డులు చెబుతున్నాయి. మొత్తం 38 ఎకరాలు భూమికి పట్టాలు ఇచ్చి ఉన్నట్లు వారి రికార్డులు చెబుతున్నాయి. మరో రెండు ఎకరాలు కంపోస్ట్ యార్డు ఏర్పాటు చేసేందుకు స్థలం కేటాయించారు. అంటే ఈసర్వే నెంబర్‌లో 54 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉండాలి. కానీ మండలంలో ప్రభుత్వ భూములు లేవని రెవెన్యూ అధికారులు పదేపదే చెబుతుంటారు. కానీ ఈసర్వే నెంబర్‌లో ఉన్న ఆక్రమణ దారులు ఎవరు? వారికి పట్టాలు ఉన్నాయా లేవా లేకుంటే ఆభూమిని ఎందుకు స్వాధీనం చేసుకోరో అర్థం కాదు. తాజాగా 80 సెంట్ల భూమి తన తాత ముత్తాతల నుండి వచ్చిందని చెబుతూ రావినూతల మల్లీశ్వరి అనే ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబం అక్కడ సాగు చేస్తున్నట్లు గ్రామసర్పంచ్ రాజ్యలక్ష్మి తహశిల్దార్‌కు ఫిర్యాదు చేశారు. వాస్తవానికి ఆభూమి ప్రభుత్వానిదని వెంటనే దానిని వెనక్కి తీసుకోవాలని కోరారు. పనిలో పనిగా 309 సర్వే నెంబర్ మొత్తం సర్వే చేసి ఆక్రమ ణలకు గురి అవుతున్న భూమిపై ప్రభుత్వ బోర్డులు పెడితే ప్రభుత్వం పేదలకు పంపిణీ చేయడానికి అవకాశం ఉంటుంది. ఈవిషయంలో రెవెన్యూ అధికారులు శ్రద్ధ చూపాలని ప్రజలు కోరుతున్నారు.

ఊర చెరువు బావిలో మృతి చెందిన గేదెలు..?

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఊర చెరువు బావిలో నోరులేని మూగజీవాలు మృత్యువాత పడి ఉన్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన ఒక రైతు తోటకు అడవి జంతువుల బెడద బారి నుండి పంటను కాపాడుకునేందుకు పొలం చుట్టూ వేసి ఉన్న ఫెన్సింగ్‌కు అక్రమంగా విద్యుత్ కనెక్షన్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో గ్రామంలోని రైతులకు చెందిన రెండు గేదెలు మేతమేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్తు ఫెన్సింగ్‌ను తాకి షార్ట్ సర్క్యూట్‌కు గురయ్యాయి. వాటిని గమ నించిన పొలం యజమాని ఈ నింద తనపై ఎక్కడ వస్తుందో అని గేదెలను హుటాహుటిన ఇతర వ్యక్తుల సాయంతో పొలం సమీపంలో గల ఊర చెరువులోని నీరులేని నేల బావిలో పడవేశారు. ఆ పరిసర ప్రాంతాలలో జీవాలను మేపుకుంటున్న వ్యక్తులు దుర్వాసన పసిగట్టి పలువురికి సమాచారం చేరవేశారు. దాంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. గతంలో కూడా బయట ప్రాంతాల నుండి మేత కోసం వచ్చే పలు గేదెలను మాయం చేసిన ఆరోపణలు ఉన్నాయి. మూగజీవుల పట్ల అమానుషంగా ప్రవర్తించిన వ్యక్తులపై తగిన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని కోరుచున్నారు.

'మా నమ్మకం నువ్వే జగన్'

విశాలాంధ్ర-తాళ్లూరు : ప్రభుత్వ పథకాల ప్రచారంలో భాగంగా రాష్ట్ర వైసీపీ ఇచ్చిన పిలుపుమేరకు మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం నేతలు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని రజానగరం, తాళ్లూరు, మాధవరం గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పీటిసి మారం వెంకట్ రెడ్డి, సచివాలయాల జెసిఎస్ కన్వీనర్ యాడిక శ్రీనివాస్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఐ వెంకటేశ్వర్‌రెడ్డి, మంచాల ప్రియాంక నాగార్జునరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు కరీముల్లా వైసిపి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నవరత్నాలలో భాగంగా అందుతున్న పథకాలను తెలుసు కుంటూ ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. నవ రత్నాల అమలులో భాగంగా ప్రతి ఇంటికి ఏదో ఒక పథకం ద్వారా లబ్ది చేకూరినట్లేనని ప్రజలు ఆనందోత్సవాలతో వారికి స్వాగతం పలుకుతున్నారు. ఈ కార్యక్రమంలో రజానగరం సర్పంచ్ ఎస్కే కాలేశా వలి, ఎంపీటీసీ మేడగం వెంకట్రామిరెడ్డి, తాళ్లూరు సర్పంచ్ మేకల చార్లెస్ సర్జన్, మాధవరం సర్పంచ్ తాటికొండ రేణుక, వైసీపీ నాయకులు చిన్న ఆంజనేయ రెడ్డి, జయరామిరెడ్డి పాల్గొన్నారు.

దేశాన్ని అదానికి దోచిపెడుతున్న మోదీ

- 14 నుండి 30 వరకు సీపీఐ, సీపీఎం ప్రచార జాతాలను జయప్రదం చేయండి
- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రధాని మోడీ దేశాన్ని ఆదానికి దోచిపెడుతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో మంగళవారం సిపిఐ ఒంగోలు నగర సమితి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ నాయకులు ఎస్ డి సర్దార్ అధ్యక్షత వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎం ఎల్ నారాయణ సందర్భంగా మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన తొమ్మిది సంవత్సరాల కాలంలో సామాన్య ప్రజల ఆదాయం గణనీయంగా పడిపోతూ ఉంటే, అదా నీ ఆస్తులు మాత్రం రోజు రోజుకి వందల రెట్లు పెరిగిందన్నారు. దేశంలోని 10 శాతంగా ఉన్న కార్పొరేట్ శక్తుల వద్ద 55 శాతం ధనం చేరిందన్నారు. ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ ప్రభుత్వ రంగసంస్థలను కార్పొరేట్ వ్యక్తులకు కారు చౌకగా అమ్మి వేస్తున్నారన్నారు. బిజెపి ప్రజా వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీ నుండి దేశవ్యాప్తంగా ప్రచార జాతను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఈనెల 14వ తేదీన ఒంగోలు కలెక్టరేట్ వద్ద నుండి జిల్లా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్టు నారాయణ పేర్కొన్నారు. సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుండి ఒంగోలు నగరంలో సిపిఐ సిపిఎం ప్రచార జాతా ను విస్తృతంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా ఒంగోలు అద్దంకి బస్టాండ్ సెంటర్లో ఈనెల 27న బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ నాయకులు ఉప్పుటూరు ప్రకాశరావు, కొత్తకోట వెంకటేశ్వర్లు, కే అంజయ్య, కైలా అజయ్, కల్లూరి లక్ష్మయ్య, పి నరసింహారావు, నరసింహ, నాగేంద్రబాబు, సుధాకర్, సిద్దయ్య పాల్గొన్నారు.

డాక్టర్ చీదెళ్ల నాగేశ్వరరావుకు ప్రజాబంధు అవార్డు బహూకరణ

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెంకు చెందిన ప్రముఖ శాస్త్రవేత్త, ఆర్యవైశ్య ప్రముఖుడు, కళా విభూషణ్, డాక్టర్ చీదెళ్ళ నాగేశ్వరావుకు ప్రజాబంధు అవార్డు బహూకరించారు. సోమవారం తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలంలో ఓసి సంఘర్షణ సమితి పదవ వార్షికోత్సవ మహాసభలో ఆయనకు ఈ అవార్డు ఆ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సింగం సదాశివరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందరేగా సింగం సదాశివరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ చీదర్ల నాగేశ్వరరావు రెండు తెలుగు రాష్ట్రాల్లో చేసిన సామాజిక సేవ కార్యక్రమాలు మరువలేనివన్నారు. చీదెళ్ళ నాగేశ్వరావు ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ సామాజిక సేవా కార్య క్రమాల్లో ఉధృతం చేయాలని అన్నారు. చీదల నాగేశ్వరావు మాట్లాడుతూ తాడిత, పీడిత, బడుగు, బలహీన వర్గాలకు తాను బాసటగా నిలుస్తున్నట్లు తెలిపారు. పేద విద్యార్థుల చదువుకు చేయూతనిస్తున్నట్లు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో 103 దాకా జాతీయ నాయకుల విగ్రహాలు దేవత మూర్తుల విగ్రహాలు ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. వికలాంగులకు కృత్రిమ అవయవాలు, ట్రై సైకిల్లు అందజేసినట్లు తెలిపారు. కరోనా మహమ్మారి సమయంలో మాస్కులు, ఆనందయ్య మందులు ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు, తెలంగాణ రాష్ట్రం బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రామ సజ్జల రవికుమార్ శర్మ, ప్రముఖ హైకోర్టు న్యాయవాది శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

రాజా శ్యామాల యాగం ప్రారంభించిన బాలినేని

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్ర ప్రజలందరు శు భీక్షంగా ఉండాలి సకాలంలో వర్షాలు పడి కర్షకులు ఆనందంగా ఉండాలని రాజ శ్యామల యాగం చేయిస్తున్నట్లు రీజనల్ కోఆర్డినేటర్, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఒంగోలులో ఎమ్మెల్యే బాలినేని ఆధ్వర్యంలో రాజాశ్యామాల యాగం మంగళవారం ప్రారంభించారు. ప్రముఖ వేదం పండితులు మఠం పల్లి దక్షిణమూర్తి నేతృత్వం లో వేద పండితులు యాగ క్రతువులు ప్రారంభించారు. తొలి రోజు మంగళవారం ఉదయం బాలినేని స్వగృహం లో బాలినేని దంపతులచేత కృతికా స్నానం వేద పండితులు చేయించారు. అనంతరం సాయంత్రం టి టి డి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన యాగ శాల. వద్ద మండపా రాదన లాంటి వైదిక యాగాది క్రతువులను బాలినేని దంపతుల చేత వేద పండితులు చేయించారు.శ్రీ రాజ శ్యామలదేవి సహిత మహా మండపారధాన గావించారు. గణపతి హెూమం అనంతరం మండప పూజ, చతుర్వేద పారాయణం, మహా దీపారాదన, మంత్రపుష్పమ్ పండితులు గావించి శ్రీ రాజ శ్యామ్మలా దేవి కి దర్బారు సేవను వేదోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలినేని మాట్లాడుతూ ప్రజలందరూ ఈ యాగం తిలకించి అమ్మవారి అనుగ్రహం పొందవలిసిందిగా విజ్ఞప్తి చేశారు.

జ్యోతిరావు పూలే సామాజిక విప్లవకారుడు

విశాలాంధ్ర-పామూరు : భారత ప్రథమ సామాజిక తత్వవేత్త అణగారిన కులాల సామాజిక మార్పుకోసం, తన జీవిత కాలాన్ని త్యాగంచేసిన మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే అని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు నివాళులర్పించారు. మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతి సందర్భంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి మండల టిడిపి ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోరబోయిన గంగరాజు యాదవ్, మండల యస్.సి సెల్ అధ్యక్షులు డోల శేషాద్రి, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు పందిటి హరీష్, మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్యం రమణయ్య, షేక్ ఖాజా రాంతుల్లా, మాజీ జెడ్పిటిసి హుస్సేన్ రావు యాదవ్, పాలపర్తి వెంకటేశ్వర్లు, గుంటుపల్లి శ్రీనివాసులు, పువ్వాడి వెంకటేశ్వర్లు (పెట్రోల్ బంక్) టీవీ కే సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పామూరు : అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించి యావత్ జీవితాన్ని త్యాగం చేసిన సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పేర్కొన్నారు. విజయవాడలోని ఆయన స్వగృహంలో మహాత్మా జ్యోతిరావు పూలే 115వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు ముందుగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా దారపనేని మాట్లాడుతూ అంటరానితనము కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణ కొరకు ఎనలేని కృషిచేసిన మహానుభావుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విజయవాడ మాజీ కార్పొరేటర్ పత్తిపాటి నాగేశ్వరరావు, మహిళలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పామూరు : అట్టడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సామాజిక విప్లవ వీరుడు సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని వైసిపి మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ కాజా నాయక్ రసూల్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్ల విజయభాస్కర్ రెడ్డి, స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, జొన్నలగడ్డ గోవిందయ్య, షేక్ ఖాదర్ బాషా, శ్రీరామ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-తాళ్లూరు : కుల వ్యతిరేకతకు పోరాడిన పోరాట యోధులు మహాత్మ జ్యోతిరావు పూలే అని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పీటిసి మారం వెంకటరెడ్డి తదితరులు అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరులోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పీటిసి మారం వెంకటరెడ్డి తదితరులు మాట్లాడుతూ అందరూ చదవాలి అందరికీ విద్య ఉండాలి అనే ఆలోచనతో ఉచిత విద్యను ప్రవేశపెట్టి అనేక చోట్ల పాఠశాలలను స్థాపించిన ఘనత మహాత్మ జ్యోతిరావు పూలే దేనని వారు అన్నారు .సంఘసంస్కర్తగా, త్యాగశీలిగా ఆయన చూపిన బాటలో మనమందరము నడవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు ఐ వెంకటేశ్వర్ రెడ్డి, మంచాల ప్రియాంక నాగార్జున రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు కరీముల్లా, సచివాలయాల జేసిఎస్ కన్వీనర్ యాడిక శ్రీనివాస్‌రెడ్డి, తాళ్లూరు సర్పంచ్ మేకల చార్లెస్ సర్జన్, ఎంఈఓ జి సుబ్బయ్య, రజానగరం సర్పంచ్ ఎస్కే కాలేశావలి, వైసీపీ నాయకులు వికాస్, విష్ణు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మహాత్ముని ఆశయాలు మరువలేనివి

విశాలాంధ్ర-వెలిగండ్ల : మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు ఆలోచన మరువరానిదని ఎంపీడీవో తాతపూడి సుకుమార్ నియోజకవర్గ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు సురేష్ బాబు అన్నారు. మంగళవారం మండలంలోని వెలిగండ్ల సచివాలయంలో జ్యోతిరావు పూలే 196వ జయంతి వేడుకలను సర్పంచ్ సురేష్ బాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ అనగారిన వర్గాల ప్రజల కొరకు నిత్యం కృషి చేసిన మహనీయులు జ్యోతిరావు పూలేని ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే చదువు నేర్పించి అణిచివేతకు గురవుతున్న స్త్రీ సమాజం పట్ల ఆయనకున్న ఆలోచన వేనలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు చిలకల నారాయణరెడ్డి, వైఎస్ఆర్సిపి యూత్ అధ్యక్షులు నాని, కుమారి, శ్రీలక్ష్మి, వెంకట్రావు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పామూరు : అణగారిన వర్గాల్లో అక్షర జ్యోతిలు వెలిగించిన మొట్టమొదటి సామాజిక తత్వవేత్త జ్యోతిరావు పూలే అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, మండల కార్యదర్శి పోతల ప్రభాకర్ అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను పురస్కరించు కొని సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కనిగిరి నియోజకవర్గ సహాయ కార్యదర్శి వజ్రాల సుబ్బారావు, మండల కార్యదర్శి పి ప్రభాకర్, ఏఐటియూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు వెంకటరెడ్డి, నరసింహారావు, సిపిఐ నాయకులు అబ్బిశెట్టి, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-టంగుటూరు : మండలంలోని వైయస్సార్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ పార్టీ కొండేపి నియోజకవర్గ ఇన్చార్జ్ అశోక్‌బాబు జ్యోతిరావు పూలే పుట్టినరోజు సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్యోతిరావు పూలేని గురువుగా అభినందిం చారని ఆమె భార్య మహిళా ఉపాధ్యాయురాలుగా మొదట మహిళలకు విద్య నేర్పించారని అన్నారు. మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం బస్ స్టాండ్ సెంటర్లో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరిలో మహత్మ జ్యోతిరావ్ పూలే 107వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.రవీంద్రబాబు పాల్గొని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ అంటరానితనాన్ని, మహిళ హక్కుల కోసం, మనువాదనికి, పెత్తదారి బ్రాహ్మనిజనికి వ్యతిరేకముగా పోరాడిన చిన్న కులములో పుట్టిన స్వాతంత్ర పోరాటములో పోరాడిన ముద్దు బిడ్డ విద్య ద్వారానే సమాజాన్ని మార్చాలని, అణిచివేయ బడుతున్న అణగారిన వర్గాల జీవితాల్లో అఖండ అక్షర జ్యోతులు వెలిగించి సమాజాన్ని చైతన్య పరిచిన మహనీయుడు, విద్యావ్యాప్తి కోసం ఆజన్మాంతం అగ్రకుల, ఆధిపత్య పెత్తందారులతో అక్షర యుద్ధం చేసిన గొప్ప సంఘసంస్కర్త. ఏఐటియుసి నాయకుడు గుజ్జుల బాలిరెడ్డి, ఏఐవైఎఫ్ నాయ కులు మీరవాలి,సుబ్బారావు, నాసర్, కిరణ్, కోటయ్య, అశోక్, ఐజాక్, మధు, పవన్, పుల్లయ్య, వలి రసూల్, పాల్గొన్నారు.

విశాలాంధ్ర-గిద్దలూరు : మహత్మజ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా గిద్దలూరు పూలే పార్కులో ఉన్న పూలే విగ్రహానికి గిద్దలూరు బీసీ సంఘాలు ఘనంగా నివాళులు అర్పించారు. గిద్దలూరు పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ యోగానంద ప్రసాద్ పూలమాల వేసి ప్రసంగించారు. భారత దేశంలో పీడిత ప్రజల కొరకు అలుపెరగని పోరాటం చేశారని పూలే గారి సతీమణి జ్యోతిరావు పూలేకు చదువు నేర్పి మహిళల కొరకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసి మహిళలకు విద్యని బోధించి చైతన్య పరిచారు అని తెలియచేశారు. రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కంచర్ల కోటయ్య గౌడ్ మాట్లాడుతూ పూలే ఆశయాలను కొనసాగిస్తాం అని తెలుపుతూ 10 శాతం రిజర్వేషన్ ను అగ్రవర్ణాలకు ఇవ్వడాన్ని ఖండించారు. అదే జరిగితే పెద్ద ఉద్యమమే చేస్తామని తెలిపారు. భారతదేశ చరిత్ర ను మోధి ప్రభుత్వం నాశనం చేస్తుంది అని తెలుపుతూ మొగల్ సామ్రాజ్య పరిపాలన, అక్బర్ పరిపాలన విధానాన్ని పాఠ్యాం శాల నుండి తొలగించడం మతాలను రెచ్చ గొడు తున్నాడు. అదే విధంగా బీసీల రిజర్వేషన్ తీసేందుకు కుట్ర చేస్తున్నారని తెలిపారు. ఇది బీజేపీ ప్రభుత్వానికి వినాశనం తప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంకు బీసీ నాయకులు కటారు అరుణ్ యాదవ్, అలసందలపల్లి పాండు, రిటైర్డ్ సలిజాముల కాధరయ్య, రాయపాటి నాగరాజు ఉన్నారు.